జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 30-1-2026





## మేడారం మహా సంబరం..

# పోటెత్తిన భక్తులు






ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడారంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. నేడు సమ్మక్క గద్దెనెక్కనున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది.











# సి పి ఐ కామ్రేడ్ల అడుగులు ఎటువైపు..

- హస్తం, కారు కమలం...మధ్యలో కంకి కొడవలి .
- మంచిర్యాల జిల్లాలో రంగులు మారనున్న రాజకీయ సమీకరణలు

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కామ్రేడ్ లు గా పిలువబడే సిపిఐ, సిపిఎం పార్టీలు సొంతంగా కాకుండా పొత్తు పెట్టుకుని మిత్రపక్షంగా అధికార పార్టీ కాంగ్రెస్తో కలుస్తుందా.. ప్రతిపక్షమైన బిఆర్ఎస్, బిజెపితో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుందా అనేది పెద్ద పజిల్ లా మారింది. ప్రస్తుతం సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీతో పొత్తులో ఉన్నది. వీరికి బలం ఉన్న కోల్బెల్ట్ ప్రాంతాలైన మంచిరాల మున్సిపాలిటీ, క్యా తనపల్లి ,బెల్లంపల్లి, చెన్నూర్ ప్రాంతాల్లో హస్తంతో దోస్తీ కట్టి పోటీ చేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం వరకు ఏ విషయం ప్రకటించలేదు. నేడు అనగా 3వ తేదీన సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనున్నది. అయితే ఆఖరి రోజైన నామినేషన్ స్వీకరణ రోజు శుక్రవారం సిపిఐ పార్టీ తరపున అభ్యర్థులు నామినేషన్ వేసే అవకాశాలున్నాయి.

**మంచిర్యాల జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే..**

సిపిఐ పార్టీకి కొన్ని పదుల ఏళ్ల క్రితం వరకు పునాదులు గట్టిగా ఉండేవి. అప్పుడు కేవలం కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ రాజకీయ పార్టీలే మాత్రమే ఉండేవి. బెల్లంపల్లి మున్సిపాలిటీ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నది. క్యాతనపల్లి మున్సిపాలిటీ అలాగే చెన్నూరు మున్సిపాలిటీ చెన్నూరు నియోజకవర్గంలో ఉన్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ కోల్బెల్ ప్రాంతంలో ఉన్నది. సహజంగా కార్మికులు ఉన్న ప్రాంతాల్లో కమ్యూనిస్టులకు ముఖ్యంగా సిపిఐ పార్టీకి, దాని అనుబంధ సంస్థ కార్మిక సంఘం అయిన ఏఐటీయూసీ యూనియన్ కు పెద్ద ఎత్తున క్యాడర్ కూడా ఉన్నది. బెల్లంపల్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ తరపున స్వర్గీయ గుండా మల్లేష్ మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచారు. అదేవిధంగా అక్కడి మున్సిపాలిటీలో కొంతమంది కౌన్సిలర్లు కూడా గెలిచిన చరిత్ర ఉన్నది. ఇక కేతనపల్లి విషయానికొస్తే సిపిఐ పార్టీ తరపున సర్పంచ్ గా, కౌన్సిలర్ కూడా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇక చెన్నూరులో మాత్రం మున్సిపాలిటీలో గెలవకపోయినా క్యాడర్ ఉన్నది. అలాగే కోల్ బెల్ట్ ప్రాంతంలోని శ్రీరాంపూర్ ఏరియా లో గల నస్పూర్ మున్సిపాలిటీ ఇటీవల మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైనది. ఈ నస్పూర్ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు ఇక్కడ కొంతమంది కౌన్సిలర్లు సీపీఐ తరపున గెలిచినవారు ఉన్నారు. ఇలా మంచిర్యాల జిల్లాలో సిపిఐ కి గట్టిపట్టు ఉన్నా కూడా ఓట్ల పరంగా ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని అనుకుంటున్నది. కొన్ని చోట్ల గెలిచే అవకాశాలు ఉన్నా సొంతంగా పోటీ చేసే కన్నా ఎలాగు తమకు మిత్రపక్షమైనా కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని మున్సిపాలిటీలో, ముఖ్యంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీలో ఉండాలని భావిస్తున్నారు. ఇటీవల ఖమ్మం లో జరిగిన సిపిఐ పార్టీ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, సిపిఐ పార్టీ నాయకులు అనుబంధ కార్మిక సంఘం నాయకులు కాంగ్రెస్ -సిపిఐ పొత్తుపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఖఅభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ధిత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు



పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక వైద్య వైద్య శిబిరం

- అవగాహన కోసం కరపత్రాలను విడుదల

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేక వైద్య వైద్య శిబిరంను గురువారం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అవగాహన కోసం కరపత్రాలను విడుదల చేశారు . ఆర్టీసీ బస్టాండ్ లో సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే బస్సుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో భక్తులకు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తగు సూచనలను, సలహాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ మమత ఆరోగ్య కార్యకర్త ఉమా కుమారి ఆశా కార్యకర్త సుధారాణి , బైంసా డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిబిరంలో ఎడిసి నర్సారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి లు పాల్గొన్నారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా వృద్ధులు గర్భవతులు చిన్నపిల్లలు తగు జాగ్రత్తలు పాటించాలని చాలామంది వస్తున్నందున పరిశుభ్రమైన నీ మంచి నీటిని త్రాగాలని , వంటలకు కూడా వాటినే ఉపయోగించాలని తెలిపారు . అలాగే దుమ్ము ధూళి పడిన ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినరాదని, మట్టి ప్రాంతం కాబట్టి భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్న గద్దెలకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరంలో చికిత్సలు తీసుకోవాలని కోరారు . అదేవిధంగా అత్యవసర సేవల కోసం 108 కు కాల్ చేయండ ని, మరియు మీ పిల్లలు మీరు మీ కుటుంబ సభ్యులు సమ్మక్క సారలమ్మ వెళ్లే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . దుమ్ము దూళి పడిన పదార్థాలను తీసుకోకుండా ముఖ్యంగా బయట ఆహార పదార్థాలు ఈగలు వాళ్ళని ఆహార పదార్థాలు తీసుకోరాదని , అవగాహనతో మనము వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టవచ్చన్నారు . కావున ప్రజలందరూ ఈ విషయాలను గుర్తుంచుకొని భక్తితో శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకోవాలని కోరారు .

## బీజేపీ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 52 డివిజన్ కాంగ్రెస్ పార్టీనాయకులు కోటగిరి రవి (సురభి) – స్వాతి , కాంగ్రెస్ పార్టీ 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ వెంగళ కొమురయ్య మరియు 23 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రౌతు వెంకటేష్ గురువారం బీజేపీ పార్టీ లో చేరారు . వారికి బీజేపీ జాతీయ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో వంగపల్లి వెంకటేశ్వర్ రావు, గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, చిట్టినేని హనుమంత్ రావు, బింగి ప్రవీణ్, బోయిని దేవేందర్, గాజుల ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.



# గంగాపూర్ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పీ ని తిక పంత్ ఐ.పీ.ఎస్

**రెబ్బెన జనవరి 29 ప్రజా జ్యోతి :** ఆలయ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ప్రవేశ. నిష్క్రమణ మార్గాలు పరిశీలన, పగడ్బందీ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించిన ఎస్పీ రెబ్బెన మండలం గంగపూర్ లో ఈనెల 31 నుండి రెండు రోజులపాటు నిర్వహించే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. గురువారం రోజు గంగాపూర్ జాతర గురించి దేవాలయ ప్రాంగణం. పరిసర ప్రాంతాలను, పార్కింగ్ స్థలాలు సందర్శించి జాతరను సాఫీగా నిర్వహించేందుకు కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.గుంపుల నియంత్రణ. ట్రాఫిక్ నిర్వహణ, భద్రత ఏర్పాట్లు,అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, సునీత ప్రాంతాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని



ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీసులకు సహకరించి. సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతనికి తోడ్పడాలని ప్రజలను కోరారు. ఎస్పీ గారి వెంట రెబ్బెన సిఐ సంజయ్. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు

# అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సిర్పూర్(టి)సిడిపిఓ కు అంగన్వాడీల సమ్మె నోటీసు

**సిఐటియు జిల్లాసహాయ కార్య దర్శి వెలిశాల కృష్ణమాచారి**

**జనవరి 29,సిర్పూర్(టి)నియో జకవర్గం ప్రజా జ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడీలు నిరసన తెలియ జేస్తూ అంగన్వాడి వర్కర్ల హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్ వాడిలు సిడిపిఓ విజయలక్ష్మి కు తమ్మి నోటీసు అందజేశారు. అట్టి సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెరిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ.... 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొం టుందని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్యం తెచ్చిన 4 లేబర్ కోడ్లను ఎన్ ఈ పి 2020 చట్టాన్ని రద్దుచేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించా లని, ఐసిడిఎస్ ను రక్షించాలని, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ సవరణ, విబిజీ - రామ్జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడులను



అనుమతిం చడం లాంటి కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక ప్రమాదకర విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆసిఫాబాద్ జిల్లాలోని, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐ టియు) సిర్పూర్ టౌన్ మండల ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఉమాదేవి అర్చన, నిర్మల సరస్వతి శాంత,రాజేశ్వరి దేవిక తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ (డి) పార్టీ నుండి రామగుండం మేయర్ అభ్యర్థి గా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు

**టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్**

**జనవరి 29, సిర్పూర్(టి)నియో జకవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవ స్థాపకులు రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు టిఆర్ఎస్(డి)పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబును రామగుండం మున్సిపాల్ ఎన్నికల బరిలో 41 వ డివిజన్ నుండి మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తున్నామని టిఆర్ఎస్(డి)పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎన్నికల బరిలో 60 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని రాజకీయ పార్టీలకు దీటుగా ప్రజల ఆధార అభిమానా లతో ప్రత్యామ్నాయంగా టిఆర్ ఎస్(డి) పార్టీ ఉండబోతుందని అన్నారు.తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ టెలిఫోన్ గుర్తు పై పోటీ చేసే అభ్యర్థులను గెలిపిం చేస్తున్నట్లు చుకొని రామగుండం కార్పొరేషన్ లో జెండా ఎగరవేస్తా మని పార్టీ రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, ఈదునూరి నర్సింగ్ తెలిపారు






# బాక్సింగ్ పోటీలలో మంచిర్యాల జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ కేంద్రం క్రీడాకారుల అత్యంత ప్రతిభ

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి )** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లాలాపేట్ బాక్సింగ్ హాల్లో ఈనెల 28 న జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి యు -19 బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ పోటీలలో మంచిర్యాల జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ కేంద్రం క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలను సాధించారు. ఈ పథకాలు సాధించిన పి.కార్తిక్ ( 46 నుంచి 49) కేజీల బరువులో పసిడి పథకం, ఏ రక్షిత్ (52 నుంచి 56) కేజీల బరువులో కాంస్య పథకం ను సాధించినట్లు ఖేలో ఇండియా బాక్సింగ్ కేంద్రం శిక్షకుడు చిలువేరు రాజేష్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పసిడి పథకం సాధించిన పి.కార్తిక్ వచ్చేనెల ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు (బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం) లో జరిగే 69వ ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొనున్నట్లు శిక్షకుడు చిలువేరు రాజేష్ తెలిపారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను డిఐఇ ఓ , అండర్ -19 ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బాబురావు, డివైఎస్ఓ లు అభినందించారు .

# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం సమావేశం

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం సమావేశం గురువారం జిల్లా కేంద్రంలో జరిగింది. 29,30, డిసెంబర్ 2025 న జరిగిన రాష్ట్ర మహాసభల్లో చేసిన తీర్మానాలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే ప్రభాకర్ ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులకు వివరించారు. సభ్యత నమోదు, విస్తరణ, అలాగే 2026 సంవత్సరంలో పెన్షనర్ల సమస్యలపై పోరాడడానికి ఒక కార్యాచరణను రూపొందిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కొల్ మైన్స్ అండ్ ఈపిఎఫ్ పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించాలని ఇతర సంఘాలతో కోఆర్డినేషన్ చేసుకొని కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రధర్ రావు ఫైనాన్స్ సెక్రటరీ ఏ శంకరయ్య ఉపాధ్యక్షులు బోనగిరి రాజిరెడ్డి కె ఎం ఎస్ రెడ్డి బి కుమారస్వామి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# నా పల్లె గ్రామాలు నలిగిపోతున్నాయి

**అండదండలు లేని, పేదలకు, అనాధాలకు ఉపాధి కల్పించాలి**



**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** క్షణం క్షణం ప్రజా సేవకై, పల్లెలా అభివృద్ధికై తపించే యువకుడు కోదురుపాక మహేష్ నా పల్లె గ్రామాలు సమస్యల వలయాల్లోమగ్గిపోతు నలిగిపో తున్నాయని గుర్తు చేశారు.మండలంలో అండదండలు లేని, పేదలకు, అనాధాలకు ఉపాధి కల్పించాలని వేడుకున్నారు. పల్లె గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని సంకోసించారు. వీటికి చరమగీతం పాడాల్సిన బాధ్యత నూతన సర్పంచ్ లపై ఎంతైనా అవసరం లేకపోలేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుర్తించి వాటికి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను ముఖ్యంగా, ప్రధానంగా నిర్మాణ పనులు మొదలు పెట్టాలని కోరారు. గ్రామ సభలు పెట్టినప్పుడు కనీసం ప్రజలందరూ పాల్గొంటే స్థలం కూడా సరిపోదన్నా.. అభియో గాలున్న యన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకొని ముందుగా సర్పంచ్ లు గ్రామపంచాయతీ కార్యాలయం భవనాలను కట్టించాలని బాహంగా చెప్పుకొచ్చారు. గ్రామాల రోడ్లు బాగోలేక, గ్రామాల ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ఆయన చలించిపోతారు.అభివృద్ధి కోసమని అనునిత్యం ఆ గ్రామం ఎలా ఉందని అడిగే వారు ఉండటం అనేది అతిశయోక్తికాదు. మహేష్ ప్రతిక్షణం గ్రామపంచాయతీ గ్రామాల అభివృద్ధిని కోరుకుంటున్నట్లు ఆయన సహోకులు తెలుపుతారు. మీ గ్రామానికి ఏ సమస్య ఉందని ఫలానా గ్రామస్తులను ప్రేమగా పలకరిస్తాడు. సమస్యలను తెలుసుకుని అది మీడియాకు చేరవేసేందుకు తారసా పౌరుడిగా పోటీపడతాడు.అభివృద్ధిని కోరే మనసు చెప్పకనే చెబుతోందనేది గమనార్హం.ప్రజల కష్టనష్టాలు అడిగే వారు ఉన్నంత కాలం అభివృద్ధి ఏనాడు కుంటూ పోదనేది ఇలాంటి ప్రశ్న కులనే అడిగితే తెలుస్తుందంటారు పలువురు. అన్యాయాన్ని ఎదురుస్తాడు.. అభివృద్ధికి కృషి చేస్తానని అంటాడు.. ప్రజల మధ్యలో ఉండే ప్రశ్న తత్వరిక నిరుపేదల తలుపులు తట్టే మహరిక సిపిఐ వాంకిడి మండల సహాయ కార్యదర్శి కొదూరుపాక మహేష్ మాట్లాడుతూ.. ప్రజలు సదుపాయాలేక, సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.మారుమూల గ్రామాలకు సరైన రహదారులు, వాగులపై వంతెనలు లేక వర్షాకాలంలో ప్రయాణికులు, ప్రజలు తీవ్రస్థాయిలో నరకయాతన అనుభవిస్తున్నారని వాపోయారు.పలు హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. వారసంతలో వ్యాపారులకు గద్దెలు లేకపోవడంతో నేలపైనే కూర్చుని విక్రయాలు జరుపుతున్నారన్నారు.వారసంతలో అనేక సమస్యలు పరిష్కరించాలని, అలుముకున్నాయని తెలిపారు.పలు గ్రామాల రోడ్లు,పలు చోట్ల సందర్భాన్ని పట్టి గ్రామాల్లో గ్రామస్తులకు త్రాగునీరు, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో అభివృద్ధి మందగించిందన్నారు. మండలాన్ని నూతన సర్పంచ్ లు అభివృద్ధి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యలను పాలకులు సవాళ్లుగా తీసుకోవాలని,సవాళ్లే మరో గెలుపుకు తయాదని అన్నారు.నూతన సర్పంచ్ లను గ్రామపంచాయతీ ప్రజలందరూ ఓట్లు వేసి ఐదేళ్ల గ్రామాభివృద్ధిని తమ చేతుల్లో పెట్టారన్నారు. ఐదేళ్ల ప్రజల విశ్వాసాన్ని, అపార నమ్మకాన్ని నిలబెట్టుకోవాన్నారు. సమస్యలను తీర్చడంలోనే కాకుండా ప్రజల కష్టనష్టాల్లోనూ చేదోడువాదోడుగా అండగా ఉండాలని భావించారు. మండల కేంద్రంలోని మినీ బస్టాండ్ సమీపంలో ప్రయాణికులు, ప్రజానీకానికి మరుగుదొడ్లు, తదితర సదుపాయాలు లేవని, అవి కల్పించాలన్నారు. అలాగే గత సంవత్సరాల తరబడి కుటికలో మండల బస్టాండ్ నిరుపయోగంగా ఉందన్నారు. దాన్ని ప్రయాణికులకు, ప్రజలకు ఉపయోగానికి తీసుకుని రావాలని పేర్కొన్నారు.ఇలా ప్రదాన మండల కేంద్రంలోనే సమస్యలుంటే మండలానికి చెందిన గ్రామపంచాయతీ, గ్రామాల పరిస్థితులు, స్థితిగతులు ఆ ప్రజల మన్నతికే తెలుసన్నారు. మండలభివృద్ధిని,ప్రజల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరం ఖాయం



**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరం ఖాయమని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు భీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నస్పూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ గురువారం తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేత్తుల రాజేంద్రపాణి, మంచిర్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ తన అనుచరులైన బోడకుంట సందీప్, ఈర్ల స్వర్ణకుమార్, బొట్ల మహేష్, రంగారి నరసయ్య, గోపాల్, సునీల్, మొలుగూరి మహేష్, ఉప్పు కుమార్ లతో సహా వందమందితో బిఆర్ఎస్ పార్టీలో మంచిర్యాలలో చేరారు. వీరికి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలను ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తాగిన బుద్ధి కాంగ్రెస్ పార్టీకి చెబుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పోదరి కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు ప్రజలు నమ్మి మోసపో యారన్నారు. ఇప్పుడిప్పుడే ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని తెలుసుకుంటు న్నారని కాంగ్రెస్ పార్టీ విధానాలను నచ్చక తాను బిఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం వార్డు అధ్యక్షులు రాజేశ్వర్రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి వెంకట్రెడ్డి పూదర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు

**బేజ్జూర్ జనవరి29 (ప్రజా జ్యోతి):** మండలంలోని అంబగట్ట బీట్ అటవి ప్రాంతంలో నితేల్లరావుల గుట్ట(ఉట్ల)దగ్గర ఉన్నా సమ్మక్క.సారలమ్మ జాతర ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని మెక్కులు తీర్చుకున్నారు.సిఐ సంతోష్ అమ్మవార్లను దర్శించుకున్నారు అనంతరం పర్యవేక్షణ చేశారు.భక్తుల సౌకర్యాల గురించి కమిటి వివారాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో. ఎలాంటి అవాంచానియ సంఘటనలు జరగకుండా బారి బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ తలండి నాగేష్.కమిటి ఉపాధ్యక్షులు. సిడాం తిరుపతి. తలండి తిరుపతి.నికురే అనంత్ రావు. పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో సిఎం కప్ క్రీడల సందడి

**జైపూర్: జనవరి 29 (ప్రజాజ్యోతి):** గురుకుల పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు.జైపూర్ మండలంలోని గురుకుల పాఠశాలలో గురువారం క్రీడల ఉత్సాహంతో మార్మోగింది. సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించగా, మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన సుమారు 300 మంది విద్యార్థి క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో పోటీపడి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్కంఠ భరితంగా సాగిన పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను చెన్నూరు నియోజకవర్గ స్థాయిలో జరగనున్న తదుపరి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, మండల తహసీల్దార్ వనజా రెడ్డి, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీపతి బాపూరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, హెడ్మాస్టర్ పి. శ్రీనివాసు, పీడీలు సిరంగి గోపాల్, పద్మ, పున్నం సంతోష్, సాయి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉదయ్, జూనియర్ అసిస్టెంట్ మల్లేశ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థినీ-విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ సమానంగా ప్రతిభ చూపాలని సూచించారు. క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మండలాన్ని క్రీడారంగంలో ముందంజలో నిలిపేలా విద్యార్థులు నిరంతర సాధనతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.



# బొగ్గు పెన్షన్  దారుల పెన్షన్ పెంపుదల మరియు సంబంధిత సమస్యల




**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** బొగ్గు పెన్షన్  దారుల పెన్షన్ పెంపుదల మరియు సంబంధిత సమస్యల కోసం మార్చి 2026 లో ఒకరోజు ధర్నా ను నిర్వహిస్తున్నట్లు చర్చించడానికి ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్, మరియు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్  నాయకులు తెలిపారు. ఈ మేరకు సింగరేణి ఛైర్మెన్ అండ్‌మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ వ్రాసినట్లు ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం తెలిపారు. బొగ్గు పెన్షన్ పెంపుదల, సవరించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల జారీ సిపిఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డు కింద పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది పరిష్కారం కాని సమస్యలపై చర్చించ డానికి ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్, మరియు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్  18,జనవరి,  2026న సంయుక్తంగా వర్చువల్ సమావేశాన్ని నిర్వహించాయని సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకురావడానికి వివరణాత్మక చర్చల తర్వాత, పెన్షన్ పెంపుదల మరియు అనుబంధ డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య ఆందోళన కార్యక్రమాన్ని పునఃప్రారం భించాలని ఏకగ్రీవంగా నిర్ణయించా రని, 2026 మార్చి నెలలో తాల్చేర్, కొత్తగూడెం మరియు న్యూఢిల్లీలలో ధర్నాలు నిర్వహించాలని, తుది తేదీలను తరువాత నిర్ణయించి తెలియజేస్తామని పై తీర్మానం ప్రకారం, 2026 మార్చిలో ఏదైనా అనుకూలమైన రోజున కొత్తగూడెంలో ఒక రోజు ధర్నా నిర్వహించాలని ఆల్ ఇండియా కోల్ పెన్షర్స్ అసోసియేషన్ ఖచ్చితమైన తేదీని ముందుగానే విడిగా తెలియజేస్తామన్నారు. స్వల్ప పెన్షన్, బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1948కి శాసనసభ సవరణలో విపరీతమైన జాప్యం, అనేక సందర్భాల్లో సవరించిన సిపిఆర్ ఎం ఎస్ క్రింద వైద్య రీయింబర్స్‌మెంట్,మెడికల్ కార్డు ప్రయోజ నాలలో లోపాల కారణంగా బొగ్గు పెన్షనర్లు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను సంబంధిత అధికారులందరి దృష్టికి తీసుకురావడానికి ఈ ఆందోళనను శాంతియు తంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేపడతామని, సింగరేణి  మేనేజ్‌మెంట్ పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను పరిష్కరించడంలో తన మద్దతును అందిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# సఖి మహిళా మండలి సేవా కార్యక్రమాలో భాగంగా నిరు పేద మహిళలకు చీరల పంపిణీ

**భర్తలు చనిపోయిన ఒంటరి మహిళలకు 5,000/ రూపా యల నగదు ఆర్థిక సాయం**

**సఖి సోదరిమణులకు శాలువా లతో సన్మానించి సేవ సర్టిఫికెట్ లు అందజేసి మేమొంటో లతో సత్కరించిన**

**సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**





**జనవరి 29, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి  న్యూస్:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పట్టణంలోని నాగారంలో సఖి మహిళా మండలి ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా మండలి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడారి అన్నపూర్ణ యాదవ్, జనరల్ సెక్రెటరీ మహిళా సురేఖ నాతో కలిసి మాట్లాడుతూ.... మహిళా మండలి ధూంధాం కార్యక్రమంలో పాల్గొన్న సోదరీమణులకు హైదరాబాద్ సకి మహిళా మండలి చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసి సఖి మహిళా మండలి సేవా కార్యక్రమంలో సరుకుగా పాల్గొని సేవలందిస్తూ అనారోగ్యం పాలైన రమా తో పాటుభర్తలు చనిపోయి ఒంటరిగా ఉన్న మహిళలు పర్వీన్, స్రవంతి, లకు ప్రతి ఒక్కరికి 5000 చొప్పున 15 వేల నగదు ఆర్థిక సాయం చేశామని అన్నారు. అదేవిధంగా సఖి మహిళామండలిలో చురుకు గా సేవలు అందిస్తున్న సఖి కార్యకర్తలకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. వారు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని వారికి సర్టిఫికెట్లతో సత్కరించి మెమొంటోలు అందజేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ సఖి సోదరిమణులు చాలా సంతోషం ఆనందంగా సేవ కార్యక్రమాలో పాల్గొంటున్నారని వారు ఇదే విధంగా ప్రతినెలా ప్రతి ఏరియాలో 25 సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సఖి మహిళా మండలి సోదరులతో పాటు వచ్చిన మహిళలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడారి అన్నపూర్ణ యాదవ్, నేషనల్ జనరల్ సెక్రటరీ మైల సురేఖ, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోచబోయిన రేఖ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఉట్రోజులవరలక్ష్మి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సంగీత, నేషనల్ జాయింట్ సెక్రెటరీ గద్దాల లక్ష్మి, మందాల లావణ్య, కొత్తపల్లి శారద, అలివేలు, ఉషా కిరణ్, జ్యోతి రెడ్డి, కవిత, మానస, జక్కోజుల కళావతి, రాణి, కరుణ శ్రీ, పట్నాల సావిత్రి, బత్తుల వరలక్ష్మి , మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గుడుంబా రవాణా చేస్తున్న వాహనము  స్వాదినము

**కాగజ్ నగర్  ఎక్సైజ్ సి ఐ..**

**చింతల మానేపల్లి:జనవరి 29,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని లంబాడిహెట్టి నుండి గుడుంబా రవాణా చేస్తున్నారని ముందస్తు సమాచారము మేరకు వాహన తనిఖిలు చేసి 20 లీటర్ల నాటుసారాయిని, (గుడుంబా) తరలిస్తున్న ఆటోని, మొబైల్ ఫోన్ ని స్వాదినపరుచుకొని, లంబాడిహెట్టి గ్రామానికి  చెందిన లావుడె రవిపై కేసు నమోదు చేసినట్టు కాగజ్ నగర్ ఇంచార్జి ఎక్సైజ్ సి ఐ , పి.లోభానంద్ తెలిపారు. ఈ దాడులలో  ఎస్.ఐ.  ఐ.సురేష్, ట్రైనీ ఎస్.ఐ.  కె.సుచరిత మరియు సిబ్బంది పాల్గొన్నరని లోబనంద్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఉపకార వేతనాల కొసం  షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

**( జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లాలో 5వ తరగతి నుంఛి  10వ తరగతి చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా తపాలా శాఖ అధికారితో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,  ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా వంద  శాతం ఉపకార వేతనాల వివరాలు ఆన్ లైన్ లో లో నమోదు చేయాలని తెలిపారు. రాజీవ్ విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వ,  ప్రైవేట్ పాఠశాలలలో అర్హులైన 9, 10 తరగతులు చదువుచున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 3 వేల 500  చొప్పున విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే 5వ తరగతి నుంఛి  8వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులైన ప్రతి బాలికకు 1 వేయి 500 లు , ప్రతి బాలునికి 1 వేయి  చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాల నమోదు కొరకు అర్హులైన ప్రతి విద్యార్థి మీ-సేవా ద్వారా తీసుకున్న కుల ధ్రువీకారణ, నూతన ఆదాయ ధ్రువీకారణ పత్రాలు, విద్యార్థి పేరు మీద తీసుకున్న బ్యాంకు ఖాతా / పోస్టల్ బ్యాంకు ఖాతాను ను కలిగి ఉండి, విద్యార్థి ఆధార్ కార్డు నవీకరణ చేసుకొని, బ్యాంకు ఖాతాను ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్‌తో అనుసంధానం చేసుకొని https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేని షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు వాటి నమోదు, మంజూరు బాధ్యతలు వసతి గృహ సంక్షేమ అధికారులు, మీ-సేవా నిర్వాహకులు తీసుకోవాలని, మీ-సేవ లో నమోదు అయిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి వెంటనే జారీ చేసే విధంగా ఆయా మండలాల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచే బాధ్యత లను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా పోస్టల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలలో చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులను తరగతి వారిగా నివేదిక తయారు చేసుకొని, అర్హత కలిగిన విద్యార్థుల జాబితాను మండల విద్యాధికారులకు అందించాలని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా 5 రోజులలో పూర్తి చేసి వంద  శాతం ఉపకార వేతనాల నమోదు పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ
- ఐదేళ్లలో 15 కోట్ల రూపాయలకు పైగా సిఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత.



**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది. ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో 15 కోట్లను సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాది రూపాయలను వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అలాగే విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు వివరించారు.

# టీఆర్ఎస్ (డి)పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కండె కుమార స్వామిని

- నియమించిన టీఆర్ఎస్ (డి) పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు



**జనవరి 29, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన కంటే కుమారస్వామిను తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. అనంతరం టిఆర్ఎస్(డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వసంపల్లి ఆనంద్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధినాయకులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ బలోపేతం కొరకు పాటుపడాలని ఆకాక్షించారు.పార్టీ ఆదేశాను సారం పార్టీ క్రమశిక్షణను పాటించి పార్టీ బలుపేతానికి కృషి చేయా లని నిరుపేద ప్రజల పై నిర్భయం గా పోరాడాలని ప్రజల సమస్య లను ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేటట్లు కృషి చేయాలని అన్నారు. ప్రజాసేవలో నిమగ్నమై నిరుపేదలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా,మధ్య తర గతి వారికి ధైర్యంగా ఉంటూ నిరంతరం సేవలందించాలని. తెలంగాణ రక్షణ సమితి డెమో క్రటిక్ పార్టీను, పార్టీ కార్యాచరణను పార్టీ చేస్తున్న ప్రజాసేవలను, ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ ద్వారా పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని కోరారు. నూతనంగా నియామక మైన టిఆర్ఎస్ (డి)పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ... నాయొక్క నియామకానికి కృషి చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ లకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పాటుపడుతాననీ అన్నారు.పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గా కుమారస్వామి నియామకం పట్ల రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులు గడువులో పూర్తి చేయాలి

**సమీక్ష సమావేశంలో కలెక్టర్**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 29 ప్రజా జ్యోతి:** జిల్లాలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను మార్చి 15 నాటికి పూర్తిచేసి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్, పాఠశాలల మూత్రశాలలు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వంటశాలలు, సీసీ రహదారులు, గ్రామ సమాఖ్య భవనాలు, ఫుడ్ గ్రెయిన్ గోదాముల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, తహసిల్దార్లతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు పూర్తి అయిన వెంటనే వాటిని ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి పనిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ మేనిఫెస్టోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి వెల్లడించిన టిఆర్ఎస్(డి)పార్టీ వ్యవస్థాపకులు,రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ

**జనవరి 29, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సమితి డెమొ క్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనారా యణ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి టిఆర్ఎస్ (డి) పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం తెలంగాణ రక్షణ సమితి డెమొ క్రటిక్ పార్టీ రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ పార్టీ ముఖ్యంగా నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని, రైతుకు రక్షణ కల్పిస్తామని, రేషన్ కార్డ్ పథకం వర్తింప చేస్తామని అన్నారు. పోడుభూములకు శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. ఉచిత విద్యుత్ తో పాటు శాశ్వత నీటి సమస్యలను పరిష్కరించి స్వచ్ఛమైన మంచి నీటిని అందిస్తామని అన్నారు. ఆరోగ్య రక్షణ కల్పిస్తామని అదే విధంగా తెలంగాణ ఉద్యమకారు ల బోర్డుతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన అందిస్తామని అన్నారు.అమ్మ దీవెన,దీపం పథకం అమలు చేస్తామని అన్నారు. పెళ్లి కానుక, పెన్షన్ సౌకర్యంతో పాటు, ప్రమాద బీమా గృహకల్పన పథకాలను అమలు పరుస్తామని అదేవిధంగా జయ శంకర్ క్యాంటీన్లను ప్రారంభిస్తామని టిఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాప కులు,రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు. టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర వ్యాప్తం గా టెలిఫోన్ గుర్తుతో మున్సిపల్ ఎన్నికలో పోటీ చేయడానికి సిద్ధం గా ఉందని తెలిపారు.మన తెలం గాణ పార్టీ మనకు వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తి ఉత్సవమున్న ఆశవహులు, ఆసక్తి ఉన్న, ప్రతి ఒక్కరూ తమ పార్టీలో చేరి పోటీ చేయాలనుకునే వారికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పోటీ చేయాలనుకునే ఉత్సాహం ఉన్నవారు తమకు సంప్రదించా లని అన్నారు. పార్టీలో చేరి తమ పార్టీ టెలిఫోన్ గుర్తింపు ఎన్నికల భారీలో పోటీ చేయాలను కునే వారికి పార్టీ మెటీరియల్ తో సహా బీ ఫామ్ ఇచ్చి గెలిపించుకోవడా నికి శాయశక్తుల కృషి చేస్తామని అలాంటి వారు ఎవరైనా ఉంటే వివిధ జిల్లాలో ఉన్న తమ పార్టీ నాయకులతో సంప్రదించాలని లేదానేరుగా 9347189999 చరవాణిపై మాట్లాడాలని ఆ పార్టీ రాష్ట్ర అధినేత నరాల సత్యనారా యణ తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ బిఎస్పి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ అభ్యేతులుగా బిఎస్పి అభ్యర్థులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ( బిఎస్పి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులుగా 5 వ డివిజన్ అభ్యర్థిగా కాదశి భాగ్యలక్ష్మి రవీందర్, 4 వ డివిజన్ అభ్యర్థిగా శెట్టి ప్రవళిక-శంకరయ్య, 12 వ డివిజన్ అభ్యర్థిగా అందె సమ్మయ్య లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జి నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల నామినేషన్ పత్రాలను నిర్ణీత సమయంలోగా స్వీకరించాలి.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**లక్షెట్టిపేట జనవరి 29, (ప్రజాజ్యోతి):** అభ్యర్థుల నామినేషన్ పత్రాలను నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం. 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో గద్దెపైకి సమ్మక్క ఆగమనం

- ఆద్యాంతం భక్తుల కోలాహలం
- భక్తులకు కొంగుబంగారమైన తల్లుల దీవెనలు భక్తులకు ఉండాలి
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖ దంపతులు

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి):** భక్తులకు కొంగుబంగారమైన సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలు భక్తులకు ఉండాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖ దంపతులు కోరారు. మంచిర్యాలలో గద్దెపైకి గురువారం సమ్మక్కతల్లి ఆగమనం తో ఆద్యాంతం భక్తుల కోలాహలం కనబడింది. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని గోదావరి నది తీరాన సమ్మక్క సారలమ్మ గద్దెలను జాతర ప్రారంభమైన రెండవ రోజు గురువారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులు దర్శించుకొని మొ క్కులు చెల్లించుకున్నారు. మొదటిరోజు సాలమ్మ రెండవ రోజు సమ్మక్క తల్లులు గద్దపైకి రావడంతో మంచాల గోదావరి నది తీరంలోని జాతరలో భక్తుల ప్రతి విపరీతంగా పెరిగింది. కన్నుల పండుగగా సమ్మక్క తల్లిని ఊరేగింపుగా గౌతమేశ్వర ఆలయ ప్రాంగణం కు తీసుకొచ్చారు. సమ్మక్క రాక సందర్భంగా అధిక సంఖ్యలో భక్తుల పూనకాలు భక్తిమయంతో నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి. గోదావరి ప్రాంతంలో జాతరను జరుపుకున్నారు.వన దేవతలు సమ్మక్క సారలమ్మలను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులు దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకొని భక్తులకు కొంగుబంగారమైన తల్లుల దీవెనలు భక్తులకు ఉండాలని కోరుకున్నారు. మంచిర్యాల మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సిబ్బందిని అభినందించారు. మరింతగా ఈ ప్రాంతం వృద్ధిలోకి రావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.







# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

**తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ పిలుపు**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 29 ప్రజా జ్యోతి:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ గురువారం ఆసిఫాబాద్‌లోని తెలంగాణ భవన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మర్యాదపూర్వక సమావేశంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని మరింత బలోపేతం చేసి, భారీ మెజారిటీతో విజయం సాధించేలా కార్యాచరణ రూపొందించాలని నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్త ఎన్నికలను సవాలుగా తీసుకుని క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని, ప్రజల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నేతలు సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగితే విజయకేతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, సర్పంచ్ బుర్స పోచయ్య, బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, నిస్సార్, పొన్నాల నారాయణ, సయ్యద్ జావీద్, అహ్మద్, షాకీర్, సురేష్, బాలకృష్ణ, జీవన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టణ అభివృద్ధి సాధ్యం: శ్యామ్ నాయక్

**జనకపూర్ వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజల సమస్యలకు భరోసా**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 29 ప్రజా జ్యోతి :** రాబోయే ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గురువారం ఉదయం వార్డు నం. 01, 14, జనకపూర్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. మార్నింగ్ వాక్‌లో ఆయన కాలనీ వాసులను ఆత్మీయంగా పలకరిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలన్న దిశగా ఓటు అభ్యర్థించారు. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర చర్యలు తీసుకునే ప్రయత్నం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం.డి. నిజాం, వినోద్, భీం రావు, గౌతమ్, రేవయ్యా, అశోక్, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29,( ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ ఎన్నికల సంద ర్భంగా ఎన్నికల నియమావళి ని పకడ్బందీగా అమలు చే యాలని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎ ఫ్ ఎస్ టి), స్టాటిక్ సర్వైలెన్స్ (ఎస్ ఎస్ టి) బృందాల సభ్యు లకు నిర్వహించిన ప్రత్యేక శిక్ష ణలో, మున్సిపల్ ఎన్నికల సా ధారణ పరిశీలకులు డి. హను మంత్ నాయక్ తో కలిసి ఆ యన పాల్గొని పలు కీలక సూ చనలు చేశారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వా తావరణంలో నిర్వహించడం లో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల పాత్ర కీలకమని తె లిపారు. నగదు, మద్యం, బ హుమతుల పంపిణీపై నిరంత ర నిఘా ఉంచాలని, ఫిర్యాదు లపై వెంటనే స్పందించాలని సూచించారు. ప్రతి తనిఖీ ని



వీడియో రికార్డు చేయడంతో పాటు నిబంధనల ప్రకారం రి కార్డులు నిర్వహించాలని ఆదే శించారు. శిక్షణ అనంతరం ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల కోసం కేటాయించిన వాహనా లను కలెక్టర్, సాధారణ పరిశీ లకులు జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ వాహనాలు క్షేత్ర స్థా యిలో నిరంతర పర్యవేక్షణ చే పడతాయని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ము న్సిపల్ కమిషనర్ రాజు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజానికి ఆదర్శప్రాయుడు

**రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడిన సాయి**

**నేరడిగొండ జనవరి 29 ( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన సాయి సమాజానికి ఆదర్శప్రాయుడు రక్తదానము అంటే దూరాన్ని కూడా లెక్క చేయడు. ఈరోజు బైంసా పట్టణానికి చెందిన ముత్తన్న అనే పేషెంట్ కు అత్యవసర పరిస్థితిలో దేవేందర్ రెడ్డి హాస్పిటల్ లో చేరాడు. అత్యవసరంగా పాజిటివ్ గ్రూపు రక్తము అవసరం ఉండడంతో సమాచారం అందుకున్న సాయి దురాన్ని కూడా లెక్కచేయకుండా నేరడిగొండ నుండి బయలుదేరి నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి హాస్పిటల్ లో ముత్తన్నకి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. సమాజానికి ఆదర్శ ప్రియుడు రక్తదానం అంటే దూరాన్ని కూడా లెక్కచేయడు. అవకాశం సమయం ఉన్నప్పుడు పదిమందికి ఉపయోగపడే ఆయన నిస్వార్థంతో తన శక్తి మేరకు సహాయం చేస్తూ ఇతరుల కష్టాలను తీరుస్తున్నాడు. నిజజీవితంలో తన చుట్టూ ఉన్నవారికి ధైర్యాన్ని ఇస్తూ




సామాజిక బాధ్యతను పంచుకుంటాడు. రక్తదానము చేసిన సాయిని పలువురు అభినందించారు.

# రాళ్లగూడలో మహిళ దారుణ హత్య

- కుటుంబ సభ్యులు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- పాత కక్షల కారణంగా హత్య: కుటుంబం ఆవేదన
- ఆత్మకురి కళావతి మృతికి సమగ్ర దర్యాప్తు కావాలి
- నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలి
- హత్యకు పాల్పడిన దుండగులను గుర్తించాలి కుటుంబ సభ్యులు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 29 ప్రజా జ్యోతి :** దహెగాం మండలం బోర్లకంట గ్రామ పరిధిలోని రాళ్లగూడలో మహిళను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనా వివరణ బుధవారం వెలుగులోకి వచ్చింది. రాళ్లగూడకు చెందిన ఆత్మకురి కళావతి (35), భర్త సంతోష్ వ్యవసాయ కూలీలుగా నిరుపేద కుటుంబంలో జీవనం సాగిస్తున్నారు. కళావతికి కుమారుడు అంజన్న (16), కూతురు అక్షిత (14) ఉన్నారు. ఇద్దరూ స్థానిక జడ్పీ హెచ్ఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్నారు. జనవరి 28న పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఉండటంతో కళావతి కూలి పనికి వెళ్లకుండా సమావేశానికి హాజరై ఇంటికి తిరిగారు. అయినప్పటికీ సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో బంధువులు, చుట్టుపక్కల వారిని విచారించినా ఎలాంటి సమాచారం లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆందోళన చెందిన కుటుంబం పోలీసులకు సమాచారం అందించింది. పోలీసుల పరిశీలన ఆధారంగా ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు గాలింపు చేపట్టినా ఆమె ఆచూకీ లభించలేదు. తర్వాత మొబైల్ ఫోన్‌లో కాల్ చేసి రింగ్‌టోన్



శబ్దం వినిపించిన ప్రాంతంలో కళావతి మృతదేహం గుర్తించబడింది. వెంటనే పోలీసులు ఆమెను మాంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు పాత కక్షల కారణంగా హత్య జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపడం, హత్యకు పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించడం ద్వారా తమకు న్యాయం ఇవ్వాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.




# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో రెండవ రోజు 166 నామినేషన్లు స్వీకరణ

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్**

**మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల కు నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు గురువారం 166 నామినేషన్ లను స్వీకరించినట్లు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాదు అలాగే శ్రీయుత సంచాలకులు పురపాల శాఖ హైదరాబాదు ఆదేశానుసారము మున్సిపల్ సాధారణ ఎన్నికలు -2025 నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు ప్రారంభమైన మొదటి రోజు గురువారం 20 నామినేషన్లను స్వీకరించగా రెండవ రోజైనా గురువారం దాఖలైన 166 తో కలిపి మొత్తం 186 నామినేషన్లు దాఖలు అయినట్లు కమిషనర్ వివరించారు.

## డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ గౌడ్ ఎన్ఎస్ఎస్ అధికారి తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సిబ్బంది,విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల పై అవగాహన కార్యక్రమం



**జనవరి 29, సిర్పూర్(టి)నియో జకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ అధికారి తూడూరు దత్తాత్రేయ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాలు రోడ్డు భద్రత భద్రత వారోత్సవాలు భాగంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ కళాశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సిబ్బందితో కలిసి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ గౌడ్,ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ మాట్లాడు తూ...రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రమాణం చేయించారు,రోడ్డు భద్రతా చర్యల గురించి, ట్రాఫిక్ పై అవగాహన, మరియు ట్రాన్స్ పోర్ట్ చట్టాల గురించి డ్రైవింగ్ రూల్స్ మరియు ఇతర ట్రాఫిక్ విషయాల పై చాలా కూలంకషంగా విద్యార్థులు మరియు సిబ్బందికి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్కే శ్రీదేవి మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రమాదాలు జరిగితే జరిగే నష్టం గురించి చాలా విపులంగా వివరించారు. అదేవిధంగా ఆర్టీఓ శంకర్ నాయక్ ఎంవిఐ లు చంద్రశేఖర్, విక్రమ్ రాజశేఖర్, కె.రామచంద్ర నాయక్ తమ రోడ్డు భద్రతపై ట్రాఫిక్ నియమాలపై వివరించి విశ్లేషించి కృపకరించి అవగాహన కల్పిం చారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నరసింహం ట్రాఫిక్ విషయాలపై విద్యార్థులకు కవిత రూపంలో మంచి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్,టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# 15వ డివిజన్‌లో టికెట్ల పోరు ఉత్కంఠ

మంచిర్యాలరూరల్ జనవరి29(ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రాజకీయంగా హాట్ సీట్‌గా మారుతోంది.ఈ డివిజన్‌లో ప్రధాన పార్టీల మధ్య టికెట్ల కోసం పోటీ తీవ్రతరం అవుతుండగా, కీలక నేతల రాజకీయ భవిష్యత్‌పై కూడా చర్చ జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ పార్టీ తరపున చింతపండు శ్రీనివాస్తో పాటు మాజీ సర్పంచ్,ఎం.పి.టి.సి దేగ బాపు టికెట్ ఆశిస్తున్నారని సమాచారం.పార్టీ అంతర్గతంగా సాగుతున్న చర్చల్లో,మారుతున్న రాజకీయ సమీకరణలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చింతపండు శ్రీనివాస్ వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. గతంలో పార్టీ కార్యకలాపాల్లో ఆయన చురుకైన పాత్ర,స్థానిక స్థాయిలో ఉన్న పట్టు ఇందుకు కారణమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయవాది మొగిలి సత్యంకు టికెట్ దాదాపు ఖరారైనట్టుగా సమాచారం. బీఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే అభ్యర్థిపై స్పష్టతకు వచ్చినట్లు, కేవలం అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇక కాంగ్రెస్ టికెట్ దక్కకపోతే తన రాజకీయ భవిష్యత్‌ను సుస్థిరం చేసుకునే దిశగా దేగ బాపు బీఆర్ఎస్ వైపు చూసే అవకాశము లేకపోలేదని స్థానికంగా చర్చ నడుస్తోంది.గత అనుభవం, స్థానిక మద్దతు ఉన్న నేత కావడంతో ఆయన తదుపరి అడుగు ఏవైపు ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. నామినేషన్ల గడువు ఈ నెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో,టికెట్ కోసం అభ్యర్థులు పార్టీ పెద్దలతో భేటీలు, మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చివరి క్షణంలో రాజకీయ సమీకరణలు ఎలా మారతాయన్నది 15వ డివిజన్ రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించనుంది.15వ డివిజన్‌లో కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య సాగుతున్న ఈ టికెట్ల పోరు, స్థానిక రాజకీయాల్లో మలుపులు తిప్పే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# వంట గది నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్

కెరమెరి జనవరి 29 ప్రజా జ్యోతి: కెరమెరి మండలంలోని సుల్తాన్ గూడలో ఉన్న ఉర్దూ మీడియం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న వంట గది నిర్మాణ పనులను కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వంట గది నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలయ్యేందుకు వంట గది కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాలీమ్ ఖాన్, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అభ్యర్థుల మొదటి జాబితా ను విడుదల చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

మంచిర్యాల, 29, జనవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు మొదటిసారిగా జరుగు తున్న ఎన్నికలకు గాను భారతీయ జనతా పార్టీ తరపున చేయబోతున్న అభ్యర్థుల మొదటి జాబితాను బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు గురువారం రాత్రి విడుదల చేశారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం గౌతం రావు సంతకం తో జాబితా విడుదలైంది. అభ్యర్థులు వివరాల ప్రకారం.. మూడవ వార్డులో జనరల్ మహిళ రిజర్వేషన్ లో అభ్యర్థిగా బారుపాటి సుమలతను ప్రకటించారు. 6 వార్డులో ఎస్సీ మహిళా రిజర్వేషన్లు వనపర్తి కేత, 9వ వార్డులో ఎస్సీ మహిళ రిజర్వేషన్ లో జాడి రూప, 21 వ వార్డులో జనరల్ లో చిట్టినేని హనుమంతరావు, 24 వ వార్డులో జనరల్ మహిళా రిజర్వేషన్ లో కుర్రే హారిక, 26వ వార్డులో జనరల్ కింద రావననేని శ్రీనివాస్, 41, 43 వార్డులలో జనరల్ మహిళా రిజర్వేషన్ల ప్రకారం ఆకుల అన్నపూర్ణ, ఆడెపు శ్రీలత లను, 55 వార్డులో బీసీ మహిళా రిజర్వేషన్ లో బోయిని మమత, 58 వార్డులో జనరల్ మహిళ రిజర్వేషన్ లో బోట్ల అనిత లను మొత్తం పదిమంది అభ్యర్థులను బిజెపి పార్టీ తరపున పోటీ చేయడానికి జాబితాను విడుదల చేశారు



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా అంగన్వాడీ సమ్మె

**కార్మిక చట్టాలపై సిఐటియు ఆధ్వర్యంలో నోటీసు**

ఆసిఫాబాద్, టౌన్ జనవరి 29:ప్రజా జ్యోతి : సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ స్థానిక అధికారికి సమ్మె నోటీసు అందించింది ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్తంగా అంగన్వాడీ సమ్మెలో టీచర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం ఉద్యమించనున్నట్టు తెలియజేశారు. సమ్మె నోటీసును ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి విజయలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, ఎన్.ఇ.పి 2020 చట్టాలను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఐసిడిఎస్‌ను రక్షించాలని, అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, విద్యుత్ సవరణ, విబిజీ-రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీ లో విదేశీ పెట్టుబడులను అనుమతించడం వంటి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ల పిలుపు మేరకు ఈ సమ్మె విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్& హెల్పర్స్ యూనియన్ (సిఐటియూ) సిర్పూర్ టౌన్ మండల ప్రాజెక్టు అధ్యక్షులు, కార్యదర్శులు ఉమాదేవి అర్చన, నిర్మల సరస్వతి శాంత, రాజేశ్వరి దేవిక తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తానికి ఎదురుచూపులు

కెరమెరి జనవరి 29 ప్రజా జ్యోతి: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బొమ్మెన శిరీష తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో అల్లాడుతోంది. ఆమెకు రెండు కిడ్నీలు పూర్తిగా ొబ్బతినడంతో అత్యవసర వైద్యం అవసరమైన పరిస్థితి నెలకొంది. శిరీషకు పదేళ్లలోపు ముగ్గురు పిల్లలు ఉండగా, వారిలో ఒక కుమార్తె వికలాంగురాలు. ఇద్దరు కుమారులు కూడా చిన్న వయసులోనే జీవన పోరాటాన్ని ఎదుర్కొంటున్నారు. కుటుంబానికి ఆదాయ వనరు లేకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఇదే సమయంలో ఆమె భర్త క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఇంటికే పరిమితమయ్యాడు. పని చేయలేని స్థితిలో ఉండటంతో కుటుంబం పూర్తిగా అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రికి వెళ్లేందుకు కూడా చిల్లిగవ్వ లేని స్థితిలో ఈ కుటుంబం దాతల సహాయాన్ని ఆశిస్తోంది. ఈ కుటుంబానికి పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వారు అండగా నిలిచి దాతల సహాయం కోసం ముందుకు వచ్చారు. మానవతా దృక్పథంతో స్పందించి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని వారు కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు ఫోన్ పే ద్వారా 9666322124 (పెందోర్ శ్రీనివాస్) నంబర్‌కు ఆర్థిక సహాయం పంపవచ్చని తెలిపారు. దాతలు అందించే సహాయం బాధిత కుటుంబానికి 100 శాతం కచ్చితంగా చేరుతుందని సేవా సమితి సభ్యులు భరోసా ఇస్తున్నారు



# ఖానాపూర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు జి వీరారెడ్డి

**ఖానాపూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి వీరారెడ్డి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను గురువారం సాయంత్రం పరిశీలించారు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లైన్లతోపాటు ఆరు నామినేషన్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు అభ్యర్థులకు ఇబ్బందులు కలక్కుండా దరఖాస్తులు చేసుకునే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు అభ్యర్థులు అతి ఉత్సాహంతో వేస్తున్న నామినేషన్లు తిరస్కారణగురి కాకుండా జాగ్రత్తగా పాత్రలను పరిశీలించి అభ్యర్థులకు సూచనలు ఇవ్వాలని అన్నారు కేంద్రాల నిర్వహణ పట్ల ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్



ఎన్నికల అధికారి కమిషనర్ సుందర్ సింగ్ మండల తాసిల్దార్ సుజాత రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

# అదిలాబాద్ మున్సిపల్ ఎన్నిక ల్లో కీలకంగా మారిన మెజార్టీ మాదిగ ఓటర్లు

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29, (ప్రజా జ్యోతి):** గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎ న్నికల్లో ఎస్సీ వర్గీకరణ లక్ష్యం కై మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, దేశ ప్రధాన మంత్రి త మ జాతికల నెరవేరుస్తారనే నమ్మకంతో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మార్పీఎస్ అందించిన సంపూర్ణ మద్దతు తో బిజెపి అభ్యర్థి పాయల్ శంకర్ గెలుపొందడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నా రు. 100% స్వయంగా ఎమ్మెల్యే ఒప్పుకోవడంతో పాటు పలు వేదికల మీద ప్రకటించారని అన్నారు. ప్రస్తుతం 49 మున్సిపల్ వార్డులలో 06 స్థానాలు ఎస్సీ రిజర్వు కి కేటాయించారని, ఈ స్థానాలతో పాటు గ తంలో ఎస్సీ స్థానాలుగా ఉన్న వాటిలో మెజార్టీ మాదిగ ఓట ర్లు ఉన్నారని, అలాగే అక్కడక్కడ జనరల్ స్థానాల్లో మాదిగ ల ఓట్లు గెలుపు ఓటములను శాసించే స్థాయిలో కీలకంగా మారాయని, ఈ నేపథ్యంలో క్యాడర్ పరంగా సంస్థాగతంగా బలమైన నిర్మాణం కలిగిన ఎ మ్మార్పీఎస్ మద్దతుతో గెలిచి న స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుతం రా ష్ట్ర రాజకీయాలలో కీలకంగా మారడం అందుకు నిదర్శనం అని, ఉదాహరణకు, గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలో వేలాదిమంది దండోరా డప్పుల దరువులతో డైట్ కాలేజ్ గ్రౌండ్ రామ్ లీలా మైదానం నుండి, అంబేద్కర్ చౌరస్తా వరకు ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వహించ డం వలన ఆ రోజే స్థానిక ఎ మ్మెల్యే బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని పలు పత్రికలలో, సమాజిక మాధ్యమాలో అన్ని వర్గాల ప్రజల్లో బలమైన సంకేతం వెళ్లిందని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పదవి చేపట్టిన స్థానిక ఎమ్మెల్యే మాదిగల సమస్యలపై స్పందించిన విధానాలపై నెమరు వే సుకుంటే ఆ యొక్క వర్గం వారి పట్ల కొంత సముఖంగా ఉన్న ట్లు లేదని చెప్పవచ్చు? అలాగే ప్రస్తుత మునిసిపల్ ఎన్నికల్లో ఆరు ఎస్సీ రిజర్వేషన్ స్థానా లకు మాదిగలకు సరైన గౌరవం దక్కకపోతే అది మాదిగల నుండి బిజెపికి మధ్య మరింత గ్యాప్ పెరిగే అవకాశం లేకపో లేదని హెచ్చరించారు. ఈ వి ధానం అన్ని పార్టీలకు కూడా వర్తిస్తుందని, మాదిగల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ ప్ర ధాన నాయకుడు ఇదివరకే అ న్ని పార్టీలకు మీడియా ద్వారా అల్టిమేటశీ పంపడం గమనార్హం అన్నారు. మాదిగలకు స మ న్యాయం, సామాజిక న్యాయం, టికెట్లు కేటాయింపు చే యడం లో ఆత్మరక్షణలో పడ్డ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎ టువైపు తేల్చుకోవాల్సిన ప రిస్థితి ఏర్పడ్డదని అన్నారు. ఏ ది ఏమైనా మాదిగ ఓటర్లు ఆ దిలాబాద్ బల్దియ పీఠంపై ఎవ రిని కూర్చోబెడతారనేది త్వర లో అభిప్రాయం తెలబోతుంద ని ఆయన పేర్కొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో రెండవ రోజు 23 నామినేషన్ల దాఖలు

**ఎన్నికల అధికారి కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా రెండవ రోజు 23 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసుకున్నట్లు ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు 12 వార్డులకు గాను రెండేసి వార్డులకు ఒకటిగా 6 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు వాటిలవారీగా తీసుకున్నట్లయితే ఒకటో వార్డులో దరఖాస్తు రాలేదని రెండులో ఒకటి మూడు లో నాలుగు నాలుగులు ఆరు ఆరులో నాలుగు ఏడులో ఒకటి ఎనిమిదిలో మొగుడు తొమ్మిదిలో ఒకటి పదిలో రెండు 12లో 1 మొత్తం 20 కాగా మొదటిరోజు బుధవారం 3తో పాటు మొత్తం 23 నామినేషన్లు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని సుందర్ సింగ్ తెలిపారు పార్టీల వారీగా తీసుకున్నట్లయితే బిజెపి 4 టీఆర్ఎస్ 4 కాంగ్రెస్ 6 ఎంఐఎం 2 స్వతంత్ర అభ్యర్థులు 7 ఉన్నాయి






# బహుజన రాజ్యస్థాపనే లక్ష్యం.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP) మేనిఫెస్టో విడుదల

**అదిలాబాద్ టౌన్, జనవరి 29 ( ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ గడ్డ అంటేనే పోరాటాల గడ్డ అని కానీ దురదృష్టవశాత్తూ నేడు అభివృద్ధి విషయంలో వెనకబడిపోయిన గడ్డ అని ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న పార్టీలు ఓట్ల పండగ ముగియగానే ప్రజలను విస్మరించాయి. ఈ ధోరణిని మార్చడానికి,సామాన్యుడికి రాజ్యాధికారాన్ని అందించడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ మున్సిపల్ ఎన్నికల బరిలో నిలుస్తోంది అని జిల్లా అధ్యక్షులు సంద మహేష్ గురువారం ప్రెస్ క్లబ్లో వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి తాళ్ల రవీందర్ మాట్లాడుతూమా అభ్యర్థులు కోటీశ్వరులు కాకపోవచ్చు, కానీ ప్రజల కష్టాలు తెలిసిన గుండె బలం ఉన్నవాళ్లు. ఢిల్లీకో, హైదరాబాద్‌కో గులాంగిరీ చేసే నాయకులు మాకు అవసరం లేదు. మా వార్డు సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్‌లో గొంతెత్తి ప్రశ్నించే మొండితనం ఉన్న అభ్యర్థులను మేము రంగంలోకి దింపుతున్నాం.త్వరలోనే పూర్తి స్థాయి మేనిఫెస్టోతో ప్రతి ఇంటికి వస్తాం. రేపు నామినేషన్ వేయబోతున్న మా అభ్యర్థులను ఆశీర్వదించవలసిందిగా ఆదిలాబాద్ ప్రజలను కోరుతున్నామని వెల్లడించారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**పనులను పరిశీలిస్తున్న పంచాయతీ సిబ్బంది**

**నేరడిగొండ, జనవరి 29 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మరియు వార్డు సభ్యులు, అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం గ్రామంలోని తాగునీటి సమస్య ఉండడంతో బోర్ వెల్స్ మరమ్మతులు చేయించి. ప్రజలకు నీటి సమస్యను తీర్చారు. అంతేకాకుండా డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో మళ్లీ వర్కర్స్ చే డ్రైనేజీల పుడికను తీయించారు. గత కొద్ది రోజులుగా కొన్ని వీధుల్లో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ వెంటనే స్పందించి. చర్యలు చేపట్టారు. రోజు ఉదయం వాడల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఏమైనా సమస్యలు ఉన్నాయా ? ఉంటే తమకు తెలియజేయాలి. అంటూ చెప్పడంతో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. గెలిచిన 45 రోజుల్లోనే సమస్యలను సక్రమంగా తీరుస్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ - ఉప సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వీధి దీపాలతో పాటు మురికి కాల్వల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సమస్యను గుర్తించి. తక్షణమే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ - ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కి వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు. రవి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ దత్త హరి, కరోబార్ రాజు, మల్టీ వర్కర్లు గజ్జల గంగయ్య, కే.అడెల్లు, బి. లక్ష్మణ్, జె. బందెన్న, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# మార్గలి విలేజ్ ఫెస్టివల్ లో గు స్సాడీ నృత్యంతో అలరించిన గిరిజన కళాకారులు





**ఇచ్చోడ, జనవరి 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోనీ దుబార్ పేట్ గ్రామానికి చెందిన సకల కళా కళాకారులు చెన్నై దక్షిణ చిత్ర హెరిటేజ్ మ్యూజియం మార్గళి విలేజ్ ఫెస్టివల్ లో తమ నృత్యాలతో ఉర్రూత లూగించారు. ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆది వాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ చిత్ర హెరి టేజ్ మ్యూజియంలో జరిగే మార్గళి గ్రామ ఉత్సవం అనేది తమిళ మాసం మార్గళి (డిసెం బర్-జనవరి) లో జరిగే ఒక ఉ త్సాహభరితమైన సాంస్కృతి క వేడుక. ఇది దక్షిణ భారత గ్రామీణ సంప్రదాయాల స్ఫూ ర్తిని సజీవంగా తెలియ జేస్తుం ది. మ్యూజియం యొక్క బహి రంగ వారసత్వ వాతావరణం లో ఏర్పాటు చేయబడిన ఈ ఉత్సవం, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగా ణ రాష్ట్రాల నుండి జానపద ప్రదర్శనలు, ఆచార కళలు, సాంప్రదాయ సంగీతం, నృత్య రూపాలు, ఆధారిత సాంస్కృ తిక కలలు ప్రదర్శించబడ్డాయ ని, ఈ కార్యక్రమంలో తమ గు స్సాడీ నృత్యంతో అందరిని అలరించాయని తెలిపారు. స కల కళా కార్యదర్శి కళాకారు డు కాత్లే ఆనంద్ రావు మాట్లా డుతూ గత ఏడు రోజులుగా ఈ కార్యక్రమం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనీ, తమ సాంప్రదాయ వాయిద్యాలకు విదేశీయులు సైతం తమ ప్రద ర్శనలో భాగ్యస్వాములై తమ తో కలిసి నృత్యం చేయడం వి శేషం అని అన్నారు. తమ ప్రద ర్శనకు గాను మ్యూజియం డైరె క్టర్ శరత్ చే ప్రశంసా పత్రాలు అందుకోవడం ఆనందంగా ఉం దని, ఈ కార్యక్రమానికి సహక రించిన యజమాన్యానికి, కళా కారులకి అందరికీ ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్ర మం లో సకల కళా సంఘం కళాకా రులు తిరుపతి మాలిక్,రాము, జుగదిరావ్, నాగేష్, సంజీవ్, పరుశురాం, విశ్వనాథ్, సందీ ప్, గంగారం, వినోద్ తదితరు లు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ నామినేషన్లు దాఖలు

**రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆధ్వర్యంలో 7, 14, 42 వార్డుల నామినేషన్లు దాఖలు**

**నిర్మల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ పట్టణంలోని ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి 7, 14, 42 వార్డ్ ల అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో అధికారికంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని, అవినీతి రహిత పాలన, పారదర్శక పరిపాలనతో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయంగా ఆమ్ ఆద్మీ పార్టీ ముందుకు వస్తోందని తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సీ. హెచ్. వినోద్, ట్రెజరర్ అబ్దుల్ సాదిక్, అర్జుమంద్,శేక్ అలీం తదితర పార్టీ నాయకులు,



కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వార్డ్ నంబర్ 7 నుంచి రేష్మా బేగం, వార్డ్ నంబర్ 14 నుంచి షబానా బేగం, వార్డ్ నంబర్ 42 నుంచి అబ్దుల్ వాహెద్ లు ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# కమిషన్లకు కక్కుర్తి పడ్డ గత పాలకులు ఎమ్మెల్యే పాయల శంకర్

**ఎమ్మెల్యే సమక్షంలో సొంతగూ టికి చేరుకున్న మాజీ కౌన్సిలర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపాలిటీలో గత పాలకులు కమిషన్లకు పా ల్పడి మున్సిపాలిటీని అభివృద్ధి చేయకుండా అడ్డుకున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరో పించారు. మాజీ కౌన్సిలర్ అం దె శ్రీదేవి. సాయి సృజన్ ఎమ్మె ల్యే సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. వార్డు నంబర్ 47 నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన అందె శ్రీదేవిఆ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మె ల్యే సమక్షంలో ఆమె తో పాటు పలువురు యువకులు, మహిళలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ ఖండవాలు కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అధి కారంలోకి రావడం ఎంతైనా అ వసరమని అన్నారు. మున్సి పాలిటీలో విలీనమైన ఎన్నో గ్రామాలకు నడవలేని



పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని, ఇటీవల మున్సిపాలిటీలో విలీనమైన ఎన్నో వార్డులకు నడవలేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని ఇది గత పాలకుల తప్పిదమేనని పేర్కొన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ఆదిలాబాద్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా మార్చేందుకు కృషి చే యడం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉ న్న పశువధశాలను తొలగించ డంతోపాటు రైల్వే అండర్ బ్రి డ్జ్, ఓవర్ బ్రిడ్జ్ పనులు కొనసా గుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# ముద్రణలో నిబంధనలు తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29, (ప్రజా జ్యోతి):** ఎన్నికల ప్రక్రియలో భాగంగా ముద్రణ పనులు చేపట్టేటప్పు డు ప్రింటింగ్ ప్రెస్ యజమాను లు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలె క్టరేట్‌లో ఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అద నపు కలెక్టర్లతో కలిసి నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కరపత్రంపై వివరాలు ఉండాలన్నారు. ఎ న్నికల ప్రచారానికి సంబంధించి ముద్రించే ప్రతి పోస్టర్, కరప త్రం లేదా బ్యానర్‌పై ముద్రణ దారుడు, ప్రచురణకర్త పేర్లు, చిరునామాలు స్పష్టంగా ఉం డాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఒ కవేళ ఈ వివరాలు లేకుండా ముద్రిస్తే వాటిని చట్టవిరుద్ధంగా పరిగణించి, సంబంధిత ప్రెస్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు ను పర్యవేక్షించేందుకు వీలుగా ముద్రణ వివరాలను అధికారు లకు అందజేయాలన్నారు. ఎ న్ని కాపీలు ముద్రించారు, దా నికి అయిన ఖర్చు ఎంత అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. ప్రచురణకర్త నుంచి ముందస్తు గా నిర్ణీత నమూనాలో డిక్లరేష న్ తీసుకున్న తర్వాతే ఆర్డర్లు స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు క లెక్టర్లు రాజేశ్వర్, శ్యామలాదే వి, మున్సిపల్ కమిషనర్ రా జు, ఎన్నికల సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పతి అవార్డు గ్రహీత శాం తాబాయిని సన్మానించిన కలెక్ట ర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29, (ప్రజా జ్యోతి):** నార్నూర్ మండలం ఖైర్ డా ట్వా గ్రామానికి చెందిన పేం దూరు శాంతాబాయి గిరిజన మోహవ లడ్డు యూనిట్ ను స భ్యురాలి స్థాపించినందుకుగా ను గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర పతి భవన్, ఢిల్లీ నుండి వచ్చి న ఆహ్వానం మేరకు హాజరై ప్ర శంసాపత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా గురువారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో ఆ మెను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎన్నికల సాధారణ పరిశీలకు లు హన్మంత్ నాయక్ శాలువా తో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, గ్రామంలోని 20 మంది మహిళలు కలిసి శిక్షణ పొం దారని, గత సంవత్సరం ఆగ స్టు 1 న యంత్రాలతో కూడిన యూనిట్ ను ప్రారంభించుకోవ డం జరిగిందన్నారు. ప్రస్తుతం నెలకు ఖర్చులు పోను ఒక్కొక్క రికి 5000/- రూపాయలు ఆ దాయం రావటం జరుగుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, ఎస్సీ కార్పొరే షన్ ఈడి మనోహర్, వివిధ శా ఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కమిషన్లకు కక్కుర్తి పడ్డ గత పాలకులు ఎమ్మెల్యే పాయల శంకర్

**ఎమ్మెల్యే సమక్షంలో సొంతగూ టికి చేరుకున్న మాజీ కౌన్సిలర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపాలిటీలో గత పాలకులు కమిషన్లకు పా ల్పడి మున్సిపాలిటీని అభివృ ద్ధి చేయకుండా అడ్డుకున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరో పించారు. మాజీ కౌన్సిలర్ అం దె శ్రీదేవి. సాయి సృజన్ ఎమ్మె ల్యే సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. వార్డు నంబర్ 47 నుండి బీఆర్ఎస్ పార్టీ కి చెందిన అందే శ్రీదేవి ఆ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మె ల్యే సమక్షంలో ఆమె తో పాటు పలువురు యువకులు, మహి ళలు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ ఖండవాలు కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంక ర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అధి కారంలోకి రావడం ఎంతైనా అ వసరమని అన్నారు. మున్సి పాలిటీలో విలీనమైన ఎన్నో గ్రామాలకు నడవలేని పరిస్థితి లో రోడ్లు ఉన్నాయని,ఇటీవల మున్సిపాలిటీలో విలీనమైన ఎన్నో వార్డులకు నడవలేని ప రిస్థితిలో రోడ్లు ఉన్నాయని ఇ ది గత పాలకుల తప్పిదమేన ని పేర్కొన్నారు. నన్ను ఎమ్మె ల్యే గా గెలిపించిన తర్వాత ఆ దిలాబాద్ పట్టణాన్ని తెలంగా ణ రాష్ట్రంలో నే ఆదర్శ పట్ట ణంగా మార్చేందుకు కృషి చే యడం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉ న్న పశువధశాలను తొలగించ డంతోపాటు రైల్వే అండర్ బ్రి డ్జ్, ఓవర్ బ్రిడ్జ్ పనులు కొనసా గుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నా రు.

## మాజీ మంత్రి పి.నర్సరెడ్డి రెండవ వర్ధంతి

**సారంగాపూర్, జనవరి 29,ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పి. నర్సరెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచడి శ్రీహరి రావు మాట్లాడుతూ పేదలకు భూములను పంచిన ఘనత ఆయనదని,నిర్మల్ జిల్లాకు ఆయన లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన స్వగ్రామమైన మలక్ చించోలి గ్రామం నుండి సర్పంచ్ స్థాయి నుంచి నిర్మల్ నియోజవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి ఎనలేని సేవలు చేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెవెన్యూ మంత్రిగా, పిపిసి అధ్యక్షులు గా సేవలు అందించి ప్రజల మన్నపాలు పొందరని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బొల్లోజీ నర్సయ్య,సర్పంచ్ కూనేరు భూమన్న,మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ ఆది,కౌట్ల పిఎసిఎస్ చైర్మన్ అయిరా నారాయణరెడ్డి, నిర్మల్ మార్కెట్ చైర్మన్ లు సోమా బీమ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి, నిర్మల్ మాజీ ఎంపీపీ సాద సుదర్శన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్ మహమ్మద్, వంజర్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లు దండు సాయన్న,దిలీప్, నాయకులు దాసరి లక్ష్మణు,డీలర్ నారాయణ రెడ్డి, మధుకర్,భూమారెడ్డి, ఓలత్రి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించరు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాల పట్టివేత



**బోథ్, జనవరి 29 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని దేరాగ్రామ శివారు సమీపంలో బుధవారం రాత్రి సమయంలో అనుమతులు లేకుండా మోరాన్ని టిప్పర్లలో తరలిస్తున్న సమాచారం మేరకు బోథ్ ఎస్సై వి పురుషోత్తం తన సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి 5 టిప్పర్ల ను పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించినట్లుగా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా మొరం, ఇసుక లాంటి వస్తువులు తరలించినట్లయితే చట్టపరమైన చర్య తీసుకుంటామని ఎస్సై వి. పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సాయి కృష్ణ, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అదిలాబాదులో జోరందుకున్న నామినేషన్ లు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 29, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలలో భా గం గా నామినేషన్ల పర్వం ఊ పం దుకుంది. రెండవ రోజు నా మి నేషన్లు పెద్ద ఎత్తున దాఖలు అ య్యాయి. తెలంగాణ రాష్ట్రం లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమరం భీమ్ ఆసి ఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో ఉన్న మున్సిపాలిటీలకు జ రుగుతు న్న ఎన్నికల దృష్ట్యా వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తు న తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. రెండవ రోజు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖ లు అయ్యాయి. నామినేషన్లకు గడువు ఎక్కువ సమయం లేక పోవడం వల్ల ఆదరాబాదరగా నామినేషన్లను దాఖలు చేస్తు న్నారు. పార్టీ అధిష్టానం అభ్య ర్థుల ప్రకటన కోసం వేచి చూడ కుండా ముందుగా నామినేష న్లు దాఖలు చేస్తున్నారు. అభ్య ర్థులు పోటాపోటీగా తమ నా మినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమ ర్పిస్తున్నారు. ఐఆదిలాబాద్ మున్సి పాలిటీకి దాదాపు 149 నామినేషన్ ప త్రాలు గురువారం దాఖలు అ య్యాయి. జిల్లాలో ఒకే ఒక మున్సిపాలిటీ ఉంది. జిల్లా కేం ద్రమైన ఆదిలాబాద్ మున్సి పా లిటీలో మొత్తం 49 వార్డులు ఉన్నాయి. ఈ వార్డులకు గాను రెండవ రోజు 149 నామి నేష న్లు దాఖలు అయ్యాయి. ప్రధా న పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్, పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా తమ నామి నేష న్లు దాఖలు చేశారు. 134 మం ది అభ్యర్థులు 149 నామినేష న్ పత్రాలను దాఖలు చేశారు. బిజెపి నుండి 26 నామినేషన్లు దాఖలు కాగా ఇండియన్ నేష నల్ కాంగ్రెస్ (ఐఎన్ సి) నుంచి 65 నామినేషన్ లు, ఏ ఐ ఎం ఐ ఎం నుంచి 2 నామినేషన్ లు, బిఆర్ఎస్ పార్టీ నుంచి 35 నామినేషన్ లు దాఖలు కాగా ఇతర పార్టీలో అభ్యర్థులు 13 తమ నామినేషన్లను దాఖలు చేశారు. సమయం ఎక్కువ లేక పోవడం వల్ల ముందుగా వివిధ పార్టీల నాయకులు తమ నా మినేషన్ పత్రాలను దాఖలు చే స్తున్నారు. దీంతో మున్సిపాలి టీలకు నామినేషన్ల పర్వం ఒ క్క సారిగా జోరందుకుంది. ఇలాంటి ఆర్భాటాలు, హంగా మాలు లేకుండా సాదాసీదాగా అభ్యర్థులు తమ నామినేషన్ల ను దాఖలు చేస్తున్నారు.



## ఢిల్లీవాలా స్వీటు హోంలో తనిఖీలు

- తినే పదార్థం నందు కీటకం వచ్చిందని ఫిర్యాదు రావటమే ప్రధాన కారణం
- తనిఖీ చేసి జరిమానా విధించిన శానిటరీ ఇన్స్పెక్టర్

**నిర్మల్, జనవరి 29 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ పట్టణంలోని ఢిల్లీవాలా స్వీటు హోం నందు తినే పదార్థం నందు కీటకం వచ్చిందని ఫిర్యాదు రావటం జరిగింది దానిని తనిఖీ చేసి వారికి అపరిశుభ్రత ప్రమాణాలు పాటించినందుకు 5000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. దీనిలో శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎల్వోసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామానికి చెందిన గంటడి స్వప్న కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 5,50,000 ల సీఎమ్ఆర్ఎఫ్ ఎల్వోసి చెక్కును బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల నాయకులు రాజేందర్, సన్నిత్ రెడ్డి, సృజన్, భోజన్నతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**సారంగాపూర్,జనవరి 29, ప్రజా జ్యోతి:** గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని ఎంపీడీవో లక్ష్మి కాంతారావు ఎమ్మార్వో సంధ్యారాణి లు తెలిపారు.మండల స్థాయి సీఎం కప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. మండల స్థాయిలో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న, అడెల్లి సర్పంచ్ దండు సాయన్న, ఉపసర్పంచ్ లు జ్ఞానేశ్వర్, కృష్ణారెడ్డి, వార్డ్ సభ్యులు ఉపాధ్యాయులు మండల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

